ong-5_ong-5.qxd 4/7/2026 11:15 PM Page 1



## మాజీ సీఎం జగన్‌ను కలసిన మండవ మాలకొండ

కొండపి, ప్రభాతవార్త



వైయస్సార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైయస్సార్ సిపి గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండవ మాలకొండయ్య చౌదరి మంగళవారం తాడేపల్లి లోని వైసిపి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు .అధికార పార్టీ వారి కక్ష సాధింపు చర్యలు ఎక్కువయ్యాయని ఆయన దృష్టికి తీసుకు పోయినట్లు తెలిపారు. ప్రస్తుత నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మాజీ పిడిసిసి చైర్మన్ మాదాసి వెంకయ్య సహకారంతో సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు పోతున్నట్లు తెలిపారు . నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తీవ్ర కృషి చేస్తున్నారని తెలిపామన్నారు. పార్టీ ఓటర్లను కాపాడుకోవడంతో పాటు కొత్త ఓటర్లను సంపాదించుకునే ప్రయత్నాలు చేపట్టినట్లు తెలిపామన్నారు. ఈ ఈ సందర్భంగా మాజీ సీఎం , జగన్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నాయకులు భయపడాల్సిన పనిలేదని మీ వెనక తను ఎప్పుడు ఉంటానని తాను హామీ ఇచ్చినట్లు తెలిపారని అన్నారు అనంతరం రాష్ట్ర వైసీపీ నాయకులు రామకృష్ణారెడ్డిని రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు నారాయణమూర్తిని పుట్ట శివప్రసాద్ రెడ్డిని ఆలూరి సాంబశివరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కలిసినట్లు ఆయన తెలిపారు,

## అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్‌గా అనంత లక్ష్మమ్మ

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు తేలకుంట్ల అనంత లక్ష్మమ్మను అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది జిల్లాలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలిగా వివిధ బాధ్యతలు నిర్వహించిన అనంతమ్మ నియామకం పట్ల దేశం శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు జిల్లా టిడిపి మహిళా అధ్యక్షు రాలిగా పనిచేసిన ఆమెకు అన్నవరం ట్రస్టు బోర్డు డైరెక్టర్‌గా నియమిం చడం పట్ల పలువురు అనంతమ్మను అభినందించారు టిడిపి పార్టీలో పార్టీకివిధేయులుగా అంకితభావంతో పనిచేసిన వారందరికీ తగిన గుర్తింపు లభిస్తుందని ప్రభుత్వ సంస్థలలో భాగస్వామ్యులు కాగలరని వారి సేవలు రాష్ట్రానికి వినియోగించుకుంటుందని. టిడిపి నాయకులు పేర్కొన్నారు. అనంతమ్మను బోర్డు డైరెక్టర్గా నియమించుటకు సహకరించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావుకు తనకు సహకరించిన పార్టీ వర్గాలకు అనంతమ్మ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## సెన్సెక్స్ సర్వే నుండి అంగన్వాడీలకు మినహాయింపు ఇవ్వాలి

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రకాశం జిల్లా డిఆర్‌ఓకి అంగన్వాడీ టీచర్స్ కు సెన్సెస్ సర్వే నుండి అంగన్వాడీలకు మినహాయింపు ఇవ్వాలని కోరడమైనది ఈ సర్వే వల్ల ప్రీస్కూల్ దెబ్బతింటుంది లబ్ధిదారుల పేస్ యాప్ల ప్రతిరోజు తీయవలసి వస్తుంది ఈవెంట్స్ సెన్సెస్ మానిటరింగ్ వివిధ రకాల యాప్ల వీటన్నిటికీ ఇబ్బంది కలిగే అవకాశం ఉన్నది మరియు స్కూలులో పిల్లలు ఆయా ఒక్కటే ఉంటే ఏ ప్రమాదం జరిగినా తెలిసి తెలియని పిల్లలకు చాలా నష్టం జరిగే అవకాశం ఉన్నది కావున మాకు ఈ సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలని అంగన్వాడీలకు ఇతర పనులేమీ అప్ప చెప్పరాదని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఒక జీవో కూడా ఇచ్చి ఉన్నారు ఆ జీవోని జతచేస్తూ రిప్రజెంటేషన్ ఇవ్వడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ ఒంగోలు ప్రాజెక్టు కార్యదర్శి ఎమీ మా జిల్లా కోశాధికారి సుబ్బమ్మ సిఐటియు జిల్లా నాయకులు టి మహేష్ అంగన్వాడి నాయకత్వం సంధ్య శోభా నిర్మల నాగేంద్రం శ్రీదేవి అందరూ పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త




స్థానిక ముంగమూరు రోడ్‌లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరిగినట్లు కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆయిన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో జీవన శైలి లో వచ్చిన మార్పులవల్ల మధుమేహం,రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి కాబట్టి విద్యార్థులు ఆరోగ్య కరమైన జీవన శైలి నీ అలవర్చుకోవడం అత్యవసరమని, శుభ్రమైన పరిసరాలు,పోషకాహారం, నియమిత వ్యాయామం, సరిపడ నిద్ర, ఆరోగ్యాన్ని కాపాడేందుకు కీలక పాత్ర పోషిస్తాయని, విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ,సుసంపన్నమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన లక్ష్మీ క్వాలిటీ హాస్పిటల్ డా.బండారి అనుశ్రీ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడి కి అనుగుణంగా ప్రతి వ్యక్తి శారీరకంగా, మానసికంగా,సామాజికంగా, ఆరోగ్యంగా ఉండటం ఎంతో ముఖ్యమని,మహిళల ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యానికి పునాది అని ప్రస్తుత కాలంలో మహిళల పని ఒత్తిడి, పోషకాహార లోపం, జీవన శైలి లో మార్పుల వంటి కారణాల వల్ల అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు మరియు యువతి యుకులు యువకులు తమ ఆరోగ్యం పై మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టీ. రాజేంద్ర బాబు, పీ. నీలిమ, బి. శ్యామల, వైస్ ప్రిన్సిపల్ టి. రాజశేఖరరెడ్డి అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

కొత్తపట్నం ఏప్రిల్ 7 ప్రభాతవార్త



గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని మండల పరిషత్ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల పదవీకాలం ఏప్రిల్ 2న ముగియడంతో గౌరవంగా సర్పంచ్లందరికీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాజకీయ లకు అతీతంగా సర్పంచులు గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టవలసిన అవసరం ఉందన్నారు తాను రాజకీయంలో దాదాపు 38 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా వివిధ పదవులు చేపట్టడం జరిగిందన్నారు. గాదె పాలెం గ్రామాన్ని ఐదుసార్లు ఏకగ్రీవంగా నిలబెట్టానన్నారు ఈ ఘనత ఏ ఎమ్మెల్యే ఏ ఎంపీకి కూడా దక్కదన్నారు. ప్రస్తుతం అవగాహన లేని రాజకీయ నాయకులు పాలిస్తుండడం వల్ల సర్పంచ్ కేవలం పదవికి మాత్రమే నిధులు అన్నీ కూడా ప్రభుత్వం స్వయంగా తీసుకుంటుందన్నారు. మం డలంలో విమానాశ్రయానికి 5,000 ఎకరాలు పొలం చూపిస్తే నేటికీ నిర్మాణానికి ప్రాధాన్యత సంచరించుకోలేదన్నారు. ఎంపీగా మాగంటి శ్రీనివాస్ రెడ్డి సుబ్బరామిరెడ్డి మాగంటి సుబ్బారావు అమ్మ 30 సంవత్సరాలు ఎంపీగా ఉండి వెలుగొండ నాగార్జున జలాలు తీసుకురావడం ఎయిర్పోర్ట్ నిర్మాణం, హార్బర్ నిర్మాణం గురించి కనీసం పార్లమెంట్లో ప్రశ్న అడిగిన దాఖలాలు కూడా లేవ న్నారు. అనంతరం ఏవో గా పని చేస్తూ పదోన్నతి పై ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రావుకు ఘనంగా సాల్వలతో సన్మానించి సత్కరించారు.కార్యక్రమంలో 14 పంచాయతీ సర్పంచు లను శాల్వాలతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ జడ్పిటిసి సైకం శారద యద్దనపూడి ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపిటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపట్నంలో ప్రెస్ క్లబ్ స్థలం విషయంలో ఎమ్మార్వో వైఖరిపై ఆక్షేపణలు

కొత్తపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

కొత్తపట్నం మండలంలోని ప్రింట్ మీడియా జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రభుత్వ భూమి కేటాయించాలని కోరుతున్న నేపథ్యంలో ఎమ్మార్వో కార్యాలయ స్పందనపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే విలేకరుల అవసరాలపై సరైన ప్రాధాన్యం ఇవ్వకపోవడం పట్ల జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం పలుమార్లు వినతిపత్రాలు అందజేసినప్పటికీ,ఫైల్ పురోగతిపై స్పష్టత లేకపోవడం గమనార్హం. ముఖ్యంగా ఎమ్మార్వో స్థాయిలోనే వ్యవహారం నిలిచిపోతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇతర అవసరాల కోసం ప్రభుత్వ భూములు కేటాయించిన ఉదాహరణలు ఉన్నప్పటికీ, విలేకరుల డిమాండ్ విషయంలో మాత్రం జాప్యం కొనసాగుతుండటంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటుతో జర్నలిస్టులకు కనీస వసతులు కల్పించడంతో పాటు ప్రజా సమస్యలను మరింత సమర్థవంతంగా ప్రస్తావించే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి స్థలంకేటాయింపుపై నిర్ణయం తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మార్వో కార్యాలయం నుంచి సానుకూల స్పందన లేకపోతే, తదుపరి కార్యాచరణపై విలేకరులు ఆలోచించనున్నట్లు సమాచారం.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## వాహన పటుత్వ పరీక్షలు సద్వినియోగంచేసుకోవాలి

- ఉప రవాణా కమిషనర్ సుశీల

ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త



రవాణా కార్యాలయాలు ఒంగోలు, దర్శి, కందుకూరు, మార్కాపూర్ కార్యాలయాల్లో జరుగు వాహన పటుత్వ పరీక్షలు (ఎఫ్ సి) ఇకపై అనగా 09.04.2026 నుండి కె.పి ఎంటర్ప్రైజెస్ ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ (ఎటిఎస్) అన్నంగి(వి), మద్దిపాడు(యం) నందు జరుపబడునని ఉప రవాణా కమిషనర్ సుశీల తెలిపారు. కనుక వాహనదారులందరూ కూడా ఈ అవకాశమును సద్వినియోగపరచుకోవాల్సిందిగా తెలియపరచడమైనది. 8.4.2026కు ముందు స్లాట్స్ బుక్ చేసుకున్నటువంటి వారు క్యాన్సిల్ చేసుకుని 9.4.2026 కు బుక్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

## నిర్ణీత గడువులోగా వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలి







- అధికారులకు సూచించిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- శ్రీశైలం కొల్లం వాగు నుండి బోట్లో వెలుగొండ ప్రాజెక్టుకు ప్రయాణించి సొరంగాల పనులు ప్రాజెక్టు పనులు ప్రత్యక్ష పరిశీలన

పెద్దదోర్నాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

శ్రీశైలం కొల్లం వాగు ప్రాంతం నుండి బోట్లో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం వెలుగొండ ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, సాంకేతిక సమస్యలను దగ్గరగా పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. వెలుగొండ ప్రాజెక్టులో కీలకమైన సొరంగాలలో జరుగుతున్న లైనింగ్ పనులు, డీవాటరింగ్ సమస్యలు మంత్రి నిశితంగా పరిశీలించారు. ప్రాజెక్టు పనుల్లో నిర్లక్ష్యం అసలు సహించబోమని, పనులు నిర్ణీత షెడ్యూల్‌కు అనుగుణంగా జరగకపోతే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు అధికారులు నిర్ణీత గడువులోగానే పనులు పూర్తి చేసేందుకు కృషి చేయాలని అధికారులను, ఏజెన్సీ సంస్థకు ఆదేశించారు. ప్రాజెక్టు పూర్తయితే మార్కాపురం, ఒంగోలు, నెల్లూరు, కడప జిల్లాలకు సాగునీటి సమస్య ఉండదని తెలిపారు. నల్లమల సాగర్‌ను నింపే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగాచర్యలు తీసుకుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. సొరంగాలలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ బోట్ ప్రయాణంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వెలుగొండ ప్రాజెక్టు ఎస్ఈ అబూతాలిమ్, ఇతర సిబ్బంది ఉన్నారు. వెనుకబడిన వరప్రసాదిని అయిన శ్రీ పూల సుబ్బయ్య, వెలుగొండ ప్రాజెక్టు అనుకున్న సమయానికే పూర్తి చేసి రైతులకు, ప్రజలకు సాగు, తాగునీరు అందించాలనేదే ప్రభుత్వ ధ్యేయమని అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## వసూళ్ల రాజాలు.. పైసలిస్తేనే సమస్యలు పరిష్కారం

-అక్రమార్జనకు పాల్పడుతున్న తహసీల్దార్లు -చక్రం తిప్పుతున్న బినామీలు
- డ్రైవర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేతివాటం

ఒంగోలు, ప్రభాతవార్త



జిల్లాలో మండల తహసీల్దార్ కార్యాలయాలు అవినీతికి అడ్డాలుగా మారాయి. ధనార్జనే ధ్యేయంగా తహసీల్దార్లు పని చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మిగులు భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు సెంటుకు రూ.10వేలు వసూళ్లు చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయాల్లో పట్టాల మార్పిడి జోరుగా సాగుతున్నాయి. ఆన్‌లైన్ విధానం కావడంతో పాత తేదీలు వేసి రికార్డు రూమ్‌ల్లో చక్కబెడుతున్నారు. ఒక పట్టామార్పిడి రూ.30వేల నుంచి లక్షన్నర దాక వసూళ్లు చేస్తున్నారు. పట్టాల మార్పిడిలో మండల తహసీల్దార్ల కుంభకోణం తారా స్థాయికి చేరింది. కొందరు రెవెన్యూ అధికారులు, పాత అధికారుల, ప్రస్తుత అధికారుల సంతకాలను కూడా ఫోర్జరీ చేస్తున్నారు. ప్రభుత్వం రైతు భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లీనిక్, స్పెషల్ క్యాంపులు, పీజీఆర్ఎస్ ద్వారా అర్జీలను స్వీకరిస్తుంది. రైతుల అర్జీలను ఆసరాగా చేసుకుని జిల్లాలోని కొంత మంది తహసీల్దార్లు అక్రమార్జనకు పాల్పడుతున్నారు. కార్యాలయంలో పని చేసే డ్రైవర్లు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది లేదా ఏదో ఒక ఉద్యోగిని బినామీలుగా నియమించుకుని వసూళ్ల పర్వానికి తెరలేపారు. కొంత మంది తహసీల్దార్లు అయితే వారికున్న పలుకుబడులతో గతంలో ఒక మండల కేంద్రంలో పని చేసి బదిలీపై ఇతర ప్రాంతాలకు వచ్చిన అక్కడ పని చేసే ఉద్యోగి అతనికి నమ్మకంగా పని చేసే ఉద్యోగిని ఇక్కడికి డిప్యూటేషన్‌పై వేయించుకుని అతని ద్వారా వసూళ్ల పర్వానికి తెరలేపుతున్నట్లు తెలిసింది. కొంత మంది తహసీల్దార్లు అయితే వారి బంధువులను కాంట్రాక్ట్ ఉద్యోగిగా పెట్టుకుని వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం. ఒక మండల కేంద్రంలో రైతుకు పక్కాగా ఉన్న రికార్డులను ఆన్‌లైన్ చేయమంటే ఒక అధికారి భారీగా డిమాండ్ చేసినట్లు సమాచారం. జిల్లాలోని ఒక ఆర్డీవో కార్యాలయంలో ఒక చిరుద్యోగి చక్రం తిప్పుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. భూ యజమానులతో ముందస్తు చర్యలు జరిపి వారికి అనుకూలంగా రిపోర్టులు పంపించేందుకు డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో ప్రైవేటు వ్యక్తి కూడా కీలక పాత్ర పోషిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కేంద్రమైన ఒంగోలు సమీపంలోని మద్దిపాడు మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు వంతున వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అదే తంతు జిల్లా కేంద్రమైన ఒంగోలులో కూడా ఒక ఉద్యోగిని పెట్టుకుని వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పామూరు తహసీల్దార్ కార్యాలయంలో అయితే చెప్పాల్సిన పని లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదే తంతు జిల్లాలోని అనేక మండల తహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వారిపై నిఘా ఉంచాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## వేసవి సెలవుల్లో సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోకండి: ఎస్పీ హర్షవర్ధన్ రాజు

ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త



పరీక్షలు ముగిసి వేసవి సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులు, చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు కోరారు. సరదా కోసం పిల్లలు, యువకులు గ్రామాలు, పట్టణాల శివార్లలోని కుంటలు, చెరువులు, కాలువలు, బావుల వద్దకు లేదా ఈతకు వెళ్లకుండా జాగ్రత్తపడాలని సూచించారు. గతంలో ఇలాంటి ప్రమాదకర జలాశయాల్లోకి వెళ్లి పలువురు మృత్యువాత పడి కుటుంబాలకు తీరని విషాదం మిగిల్చిన సంఘటనలు ఉన్నాయని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని కోరారు. ఈతకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే సరదాగా వెళ్లిన పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ, వారు ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈత రాకపోతే కలిగే ప్రమాదాల గురించి చిన్నారులకు అవగాహన కల్పించాలని సూచించారు. జలాశయాలు, బావులు, కాలువలు, చెరువులు, కుంటల్లో ఈత కొట్టేముందు, ఈత తెలిసిన వారు కూడా నీటి లోతును కర్రల సాయంతో ముందుగా పరిశీలించుకోవాలన్నారు. నీటి ప్రవాహ వేగం ఎక్కువగా ఉంటే ఈతకు వెళ్లకూడదని, విహారయాత్రలు లేదా తీర్థయాత్రలకు వెళ్లినప్పుడు లోతు తక్కువగా ఉన్న ప్రదేశాల్లోనే స్నానం చేయాలని, లోపలికి వెళ్లరాదని, ఈత రాకపోయినా స్నేహితులు బలవంతం చేయకూడదని స్పష్టం చేశారు. చెరువులు, బావులు, కాలువల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, నీటి లోతును తెలియజేసే సూచనలు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ముళ్ల కంచెలు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే చిన్నారులు ఈతకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రమాదం సంభవించిన వెంటనే డయల్ 112 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు.

## జూన్ డెడ్‌లైన్ వెలిగొండ పనులకు వేగం పెంచండి..!







- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశం
- నిర్వాసితులకు 900 కోట్లు.. మూడు విడతల్లో చెల్లింపు..

మార్కాపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ఉమ్మడి ప్రకాశం జిల్లాకు ప్రాణాధారమైన వెలిగొండ ప్రాజెక్టు పనులను జూన్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఆయన మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబుతో కలిసి ప్రాజెక్టు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. కొల్లం వాగు నుంచి సొరంగ మార్గంలో ప్రయాణించి పనుల పురోగతిని సమీక్షి ౦చిన మంత్రి, అనంతరం దోర్నాల టన్నెల్ ప్రాంతానికి చేరుకొని ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించారు. అక్కడే ప్రాజెక్టు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి పది రోజులకు ఒకసారి ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష చేస్తున్నారని తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ పనులు ఇప్పటికే 70 శాతం పూర్తయ్యాయని పేర్కొన్నారు. టన్నెల్1లో మిగిలిన 1.20 లక్షలక్యూబిక్ మీటర్ల మట్టిని అత్యవసరంగా తొల గించాలని అధికారులకు స్పష్టంచేశారు.నిర్వాసితులకు చెల్లించాల్సిన రూ.900 కోట్లను ఏప్రిల్ నుంచి జూన్ వరకు విడతల వారీగా చెల్లిస్తామని వెల్లడించారు. వచ్చే రెండునెలల్లో పనులను వేగవంతంచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో ప్రాజెక్టుకు సంబంధించిన రూ.1200 కోట్ల బిల్లులను చెల్లించినట్లు మంత్రి వివరించారు.గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ,పూర్తికాని పనులతోనే ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఎద్దేవ చేశారు.కార్యక్రమంలో కలెక్టర్ ఎం. విజయ సునీత, ప్రాజెక్టు సీఈ కె.

### భూగర్భ జలాల పెంపు ప్రధాన లక్ష్యంగా

## జలధార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



: కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త

భూగర్భ జలాల పెంపే ప్రధాన లక్ష్యంగా నిర్వహిస్తున్న జలధార కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కల్లెకర్ పి. రాజాబాబు, అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జలధార కార్యక్రమం నిర్వహణ పై ఇరిగేషన్, డ్వామా, గ్రౌండ్ వాటర్, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ మరియు దాని అనుబంధ శాఖలు, సిపిడిసిఎల్ శాఖల అధికారులు, మరియు సంబంధిత శాఖల మండల స్థాయి అధికారులతో వర్చువల్ గా సమావేశమై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జలధార కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా ప్రజా ఉద్యమంగా అన్నీ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన “జలధార“ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. “జలధార“ కార్యక్రమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 15 వరకు జలధార కార్యక్రమంనకు సంబంధించి పనుల గుర్తింపు, ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 20 వరకు అందుకు సంబంధించిన పనుల మంజూరు, ఏప్రిల్ 21 నుండి జూలై 9 వరకు పనుల పురోగతి, జూలై 10 నుండి జూలై 14 వరకు దీని మీద పూర్తిస్థాయిలో రిపోర్టింగ్ చేయడం జరుగుతుందని, ప్రధానంగా భూగర్భ జలాల పెంపు, సంరక్షణ, నీటి భద్రత తదితర ప్రధాన అంశంగా కార్యక్రమం జరుగుతుందన్నారు. చెరువుల పూడికతీత పనులు, కాలువల మరమ్మతులు, నీటి సంరక్షణ చర్యలపై అవగాహన, సమర్థవంతమైన నీటి నిర్వహణపై దృష్టి సారించేలా దిశగా ఎంపీడీఓలు, ఏపీఓలు ఏపీడీలు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. అలాగే తక్కువ నీటి తో ఎక్కువ పంటలను పండించేలా ఉద్యాన పంటలను ప్రోత్సహించడంతో పాటు బిందు, తుంపర్ల సేద్య పరికరాల వాడకంపై కూడా క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో నీటి సంఘాలను భాగస్వాములు చేయడంతో పాటు నీటి సంరక్షణ కార్యక్రమాలు గ్రామా స్థాయిలో విస్తృతంగా నిర్వహించేలా కార్యా చరణ ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయడంలో క్షేత్ర స్థాయిలో సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ ఎంపీడీఓలు కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి జడ్పీ సీఈవో చిరంజీవి, ఇరిగేషన్, సిపిడిసిఎల్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. లు వరలక్ష్మీ, వెంకటేశ్వర రావు, అశోక్ కుమార్, వ్యవ సాయ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ జెడి శ్రీ శ్రీనివాస రావు, శ్రీనివాస రావు, వెంకటేశ్వర రావు, ఉద్యాన శాఖ అధికారి గోపి చంద్ పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి ఎంపీడీఓ లు ఏపిఓలు,ఏపీడీ, సంబంధిత శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

6_6.qxd 4/8/2026 12:19 AM Page 1



## 12న సీతారామస్వామి, ఆంజనేయస్వామి, వెంకటేశ్వరస్వామి నామాల ప్రతిష్ఠ




**బల్లికురవ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
ఈ నెల 12వ తేదీన మండలంలోని కే.రాజుపాలెం గ్రామంలో సీతారామస్వామి, ఆంజనేయస్వామి, వెంకటేశ్వస్వామి నామాల ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలియజేసింది. ఇందులో భాగంగా సీతారామస్వామి నూతన దేవాలయంలో 10వ తేదీ విశ్వక్సేన ఆరాధన, శాంతి ప్రతిష్ఠ, అగ్ని పూజలు, సాయంత్రం మూలమంత్ర హోమార్చన, జాలాభిషేకం 11వ తేదీ శాంతి హోమాలు, జపాలు, జలాభిషేకం, 12వ తేదీ పరాభవ నామ సంవత్సరం, చైత్ర బహుళ దశమి ఆదివారం, శ్రవణానక్షత్ర యుక్త శుభలగ్నం, 8.39 నిమిషాలకు విగ్రహం ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు భాగవతం అప్పలాచారి తెలియజేశారు. పరిసర గ్రామాల ప్రజలు విశేష సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

## సచివాలయాల పరిధిలో చలివేంద్రాల ఏర్పాటు



**బల్లికురవ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ రవి నాయక్ తెలియజేశారు. మంగళవారం ఆయన స్థానిక కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో పాదచారులు,వాహనదారులు, తాగునీటి కోసం ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రతి సచివాలయం పరిధిలో ఈ ఏర్పాట్లు కొనసాగుతాయన్నారు. గ్రామ స్థాయిలో సచివాలయాల వద్దకు, మండల కేంద్రంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పామూరు స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైన బ్రహ్మయ్యను కలిసిన బీజేపీ నాయకులు



**పామూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
పామూరు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా నియమించిన ఎల్.బ్రహ్మయ్యని బీజేపీ సీనియర్ నాయకులు, మన ఊరు మన జెండా జిల్లా కోకన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాజం చిన్న సుబ్బయ్య, బీజేపీ పామూరు మండల నాయకులు కొత్తూరు హరగోపాల్, కొప్పరపు వెంకట సుబ్బారావులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ అయోధ్య రాముని చిత్రపటాన్ని బహుకరించారు.

## క్లస్టర్ ఇన్‌చార్జి శిక్షణా తరగతుల్లో గోళ్ళ రవీంద్రబాబు




**పామూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నాడు జరిగిన క్లస్టర్ ఇన్‌చార్జీల శిక్షణా తరగతులు కార్యక్రమంలో పామూరు మండలంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు గోళ్ళ రవీంద్రబాబు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులైన ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారన్నారు. కూటమి ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు వీరబాబు తెలిపారు.

## పేదల ఆరోగ్యానికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి



**మార్టూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సుతో మార్టూరు మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన షేక్ షబీనాకు అత్యవసర చికిత్స కొరకు ఎల్ఓసీ ద్వారా రూ.2,20,633ల చెక్కు మంజూరైంది. ఈ చెక్కును మంగళవారం బాధిత కుటుంబానికి టీడీపీ నాయకులు అందజేశారు. అదే విధంగా యద్దనపూడి మండలం జాగర్లమూడి గ్రామానికి చెందిన షేక్ మాలిన్‌కు అత్యవసర చికిత్స కొరకు రూ.2,46,288ల ఎల్ఓసీ చెక్కు మంజూరవగా బాధితకుటుంబానికి అందజేశారు.

## అమ్మ ఆశ్రమంలో వైద్యశిబిరం



**మార్టూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
స్థానిక అమ్మఆశ్రమంలో వృద్దులకు మార్టూరు ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వృద్దులను పరీక్షించి వారికి బలానికి నొప్పులకు మందులు అందించి ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ఉండుటకు సూచనలు, సలహాలు అందించి వడదెబ్బ నివారణకు హోమియో మెడిసిన్ అందజేశారు. ఈ కార్యక్రమానికి 30 మంది వృద్దులు హాజరయ్యారు. వృద్దుల కోసం ప్రతి నెల వైద్య శిబిరం నిర్వహిస్తామని వైద్యాధికారి అంజమ్మ తెలిపారు. వారికి ఆశ్రమ అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్టూరు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అంజమ్మ, అనంతవరం ఆయుర్వేద డాక్టర్ సౌమ్యారెడ్డి, సిబ్బంది తనూజ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై నియోజకవర్గ స్థాయిలో స్పెషల్ ఆఫీసర్లతో ఎమ్మెల్యే విజయ్‌కుమార్ సమీక్ష



**సంతనూతలపాడు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో మంగళవారం నాడు సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయిలో సర్పంచ్‌లు స్థానాల నూతనంగానియమింపబడిన స్పెషల్ ఆఫీసర్లతో గ్రామాల అభివృద్ధిపై సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీలో గల ఉన్నటువంటి నిధులను అత్యవసర పనులకు, సిబ్బంది వేతనాలకు వెచ్చించి వాటిని సద్వినియోగపరచాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలలో గల సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. తమ పరిధిలో పరిష్కరించలేని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. గ్రామాల్లో ప్రజలతో సమన్వయం చేసుకొని స్పెషల్ ఆఫీసర్లు తమ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ కోరారు. డ్రింకింగ్ వాటర్,శానిటేషన్, స్ట్రీట్ లైట్స్, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రథమంగా ఈనిధులను వెచ్చించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలైన స్పెషల్ ఆఫీసర్లు, డి.సురేష్‌బాబు, రాఘవేంద్ర, జ్యోతి, రవికుమార్, తహసీల్దార్‌లు వేమూరి ఆదిలక్ష్మి, బ్రహ్మయ్య, ప్రవీణ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ మాబు సుభాని, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణమోహన్,ఏఈలు వీరాంజనేయులు, మధు,రవిబాబు, డిప్యూటీ ఎంపీడీవోలు అరుణకుమారి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను సత్కరించిన ఎంపీడీవో సురేష్ బాబు, ప్రత్యేకాధికారులు



**సంతనూతలపాడు, ఏప్రిల్ 7, ప్రభతవార్త**
ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో మంగళవారం నాడు సంతనూతలపాడు ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్ డి.సురేష్ బాబు, మండల స్థాయి అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను సత్కరించారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన స్పెషల్ ఆఫీసర్ల సమావేశం తదుపరి సంతనూతలపాడు ఎంపీడీవో సురేష్‌బాబు అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీవోలు అరుణకుమారి,రవికుమార్, అసిస్టెంట్ ఇంజనీర్‌లు వీరాంజనేయులు, మధుసూదన్‌రావు తదితరులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను సత్కరించిన వారిలో ఉన్నారు.

### మంగమూరులో ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో సురేష్‌బాబు



**సంతనూతలపాడు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలో మంగళవారం నాడు జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో డి.సురేష్‌బాబు పరిశీలించారు. ఉపాధి పనులకు కూలీలు ఖచ్చితంగా వచ్చేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సురేష్‌బాబు ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి కూలీలకు ఉపాధి పనులకు సంబంధించి ఆయన అవగాహన కల్పించారు. ప్రతి రోజు టార్గెట్ ప్రకారం పనులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు తహసీల్దార్ కే.ప్రవీణ్ కుమార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేళ్ల రవికుమార్‌లు కలిసి ప్రారంభించారు. వైద్యశాల బృందం డాక్టర్ రజనీకాంత్ సారథ్యంలో ఉదయం 10గంటల నుండి 5 గంటల వరకు ప్రభుత్వ సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వయం సహాయకసంఘం మహిళలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలను తెలియజేశారు. మండల విద్యాధికారి తిరుమలశెట్టి రవి పర్యవేక్షణలో ఈ వైద్య క్యాంపు విజయవంతంగా నిర్వహించబడింది.

## డివైడర్‌ను ఢీ కొని కారు దగ్ధం

### - ఐదుగురికి గాయాలు




**సింగరాయకొండ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
ఎమర్జెన్సీ ల్యాండింగ్ జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదం లో ఐదుగురుకు గాయలై కారు అగ్నికి ఆహుతైన ఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన యర్రాంరెడ్డి శ్రీనివాసులు, సుమతి తమ ఇద్దరు పిల్లలు, వృద్ధురాలైన తల్లితో కలిసి కారులో ప్రయాణిస్తున్నారు. మార్గమధ్యలో సింగరాయకొండ సమీపంలోని జాతీయ రహదారిపై గోల్డెన్ కేఫ్ వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన ప్రభావంతో కారు బోల్తా కొట్టగా, అందులో ఉన్న ఐదుగురికి గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని బయటకు తీసి హైవే అంబులెన్స్ ద్వారా ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కారు బోల్తా కొట్టిన తర్వాత షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న ఎస్ఐ బి. మహేంద్ర ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపులోనికి తీసుకోని వచ్చి, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా క్లియర్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మాజీ సీఎం జగన్‌ని కలిసిన ప్రసాదురెడ్డి



**తాళ్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని బొద్దికూరపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీమండల ఉపాధ్యక్షులు,మాజీ సొసైటీ అధ్యక్షులు పులి ప్రసాదురెడ్డి మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అభివృద్ధి, పలు విషయాలు చర్చించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తాళ్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
మండలం కేంద్రం తాళ్లూరులో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ ఎం. రామకృష్ణారెడ్డి ఒక ప్రకటన తెలిపారు. సబ్‌స్టేషన్‌లో కొత్త ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

## ఉపాధి పనుల్లో పురోగతి లేకుంటే చర్యలు



**తాళ్లూరు, ఏప్రిల్ 7,ప్రభాతవార్త**
ఉపాధి హామీ పనుల పురోగతిలో నిర్లక్ష్యం వహించే సిబ్బంది పై చర్యలు తీసుకోను న్నట్లు డ్వామా పీడీ గంగవరపు జోసెఫ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బందితో సమావేశమై పనులు జరుగుతున్న తీరు,పని కల్పిస్తున్న వివరాలపై సమీక్షించారు. మేట్లతో మస్టర్లు వేయించాలని,ఫీల్డ్ అసిస్టెంట్లు వేయవద్దని చెప్పారు. ఇచ్చిన లక్ష్యాల మేరకు పనులను చేయించాలని,కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకం ప్రజా వేదిక కార్యక్రమం మొదటి నిర్వహిస్తారని ఏపీఓ వెంకటేశ్వర్లు ప్రకటించినప్పటికి రెండు మండలాలలో ఒకే రోజు నిర్వహించటానికి వీలు లేక పోవటంతో తాళ్లూరు మండలంలో ప్రజావేదిక బుధవారానికి వాయిదా వేసారు. ఎంపీడీఓ అజిత, ఏపీఓ వెంకటేశ్వర్లు,ఈసీ, టీఏలు, సీవోలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

### - ప్రత్యేకాధికారుల సమావేశంలో ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి



**రాచర్ల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
మండలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో ఎస్.వెంకటరామిరెడ్డి ప్రత్యేకాధికారులకు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన పంచాయతీ ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న నీటిమడుగుల పునరుద్ధరణ, ఫీడర్ కాలువల మరమ్మత్తులు, నీటి వనరుల అనుసంధానం, వరద నీటి వినియోగం, మట్టి, నీటి సంరక్షణ పనులు, రిడ్జ్ టు వ్యాలీ పద్ధతి అమలు, పచ్చదనం పెంపు, కొత్త నీటి నిల్వ నిర్మాణాలు, టెక్నాలజీ వినియోగం, గ్రామ నీటి భద్రత ప్రణాళికలతో నీటి ఉత్పత్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈఈ సిహెచ్ రామారావు, రాచర్ల డిటి వై స్వాతి,డిప్యూటీ ఎంపీడీవోలు ఐ వెంకటేష్, ఓవికేఎస్ కుమార్, పంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రంగస్వామి వారి హుండీ ఆదాయం రూ.17 లక్షలు



**రాచర్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**
మండలంలోని జేపీ చెరువు సమీప నల్లమల అటవీ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో ఈనెల 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి హుండీ ఆదాయం 17 లక్షల 15 వేల 93 రూపాయలు వచ్చిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య సోమవారం తెలిపారు. ఒక్క స్వామి వారి హుండీ ద్వారానే 11 లక్షల 74 వేల 297 రూపాయలు వచ్చాయని మిగిలిన ఆదాయం శివాలయం, ఆదిలక్ష్మి అమ్మ వారి హుండీ మరియు కళ్యాణ టిక్కెట్లు మొదలగు వాటి ద్వారా వచ్చినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు స్వామి వారి ఆశీస్సులతో విజయవంతంగా జరిగాయని ప్రారంభం నుండి ముగింపు వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అన్ని శాఖల అధికారులను నాయకులను సమన్వయపరచి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని బ్రహ్మోత్సవాలు తమకు అవసరమైన సూచనలు సలహాలు ఇస్తూ ప్రోత్సహించారన్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతంలో సహకరించిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు, అన్నిశాఖల అధికారులకు, అనధికారులకు, భక్తులకు, జేపీ చెరువు గ్రామ ప్రజలకు, పాలక మండలికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన బార్ అసోసియేషన్ ప్యానల్ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ ప్యానల్ సభ్యులను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సన్మానించారు. ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన అధ్యక్షుడు పాలుగుళ్ల శేష శయన రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎ తిరుమల ప్రసాద్, లైబ్రేరియన్ ఈ రైడర్ బాబులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలు ఎమ్మెల్యేను కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. సన్మాన కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్లు నాగేంద్ర బాబు, వెంకట రామిరెడ్డి, ఎస్కె యాసిన్ భాషా, భూపని వెంకటేశ్వర్లు, సిద్ధయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

### - ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
గిద్దలూరు నియోజకవర్గంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంపిడిఓలు అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా, వారికి చల్లని తాగునీరు అందించడమే ప్రథమ ప్రాధాన్యతని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, ప్రధాన కూడళ్లు, ప్రజలు ఎక్కువగా చేరే ప్రాంతాల్లో తక్షణమే చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఏర్పాటు చేసిన చలివేంద్రాల్లో నిరంతరం స్వచ్ఛమైన, చల్లని నీరు అందుబాటులో ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, ప్రజారోగ్యమే ముఖ్యంగా ఎండలో ప్రయాణించే బాటసారులకు, సామాన్య ప్రజలకు ఈ చలివేంద్రాలు కొండంత అండగా నిలవాలని, ప్రజల సౌకర్యం విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని ఆదేశించారు.

## వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి




**సింగరాయకొండ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
వడదెబ్బపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భానుమతి సూచించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశం డాక్టర్ ఆయేషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె క్షయ, కుష్టు వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం వడదెబ్బపై కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ వేసవిలో వడ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శరీర ఉష్ణోగ్రత 104!!నీ వరకు పెరగడం, తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జ్వరం, శ్వాసలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కార్మికులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తలకు టోపీ లేదా తలపాగా ధరించడం, తెల్లని దుస్తులు వేసుకోవడం, కొబ్బరినీళ్లు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం అధికారి డాక్టర్ భగీరథ మాట్లాడుతూ ఎన్సీడీ లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధీరేందర్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ దామా వెంకటేశ్వర్లు, టి.సూరిబాబు, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ,రాజమ్మ, విజయమ్మ, ఆరోగ్య సహాయకులు సుభాకర్, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నకండ్లేరు చెరువుకు దిక్కెవరు..!

### - చెరువుకు గండిపడి నీరు వృధాగాపోతున్న పట్టించుకోని అధికారులు
### - ఆ చెరువు కింద ఉన్న రైతుల్లో ఆందోళన
### - ఎన్ని సార్లు విన్నవించుకున్న అధికారులనిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం..?
### - తక్షణ మరమ్మత్తులు చేయకుంటే ఎంత దూరమైన వెళ్తామంటూ రైతుల డిమాండ్




**పుల్లలచెరువు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పుల్లలచెరువులో ఎన్నో ఏళ్ళ నుండి పేరుగాంచిన చిన్న కండ్లేరు చెరువుకు మళ్లీ గండి పడడంతో స్థానిక రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. గతంలో కూడా లీకేజీ కారణంగా చెరువులోని నీరు వృధా అయిన ఘటన మరువకముందే, మరోసారి అదే పరిస్థితి పునరావృతంకావడం రైతాంగాన్ని కలవర పెడుతోంది. ఎండాకాలం ప్రారంభమైన ఈసమయంలో చెరువు నీరు వృధా కావడం వల్ల భవిష్యత్తులో తీవ్రనీటి ఎద్దడి ఎదురయ్యే ప్రమాదం ఉందని రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. చెరువు కట్ట దిగువ భాగంలోని లెఫ్ట్ కెనాల్ నుంచి భారీగా నీరు బయటకు వెళ్లిపోతుండడంతో పరిస్థితి మరింత విషమిస్తోంది. చెరువు అంతర్భాగంలో గండి పడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత నీటి పారుదల శాఖ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎటువంటిచర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో చెరువును పరిశీలించిన వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు (టీ-5) సాధన సమితి సభ్యులు, రైతు సంఘం నాయకులు జీవీ గురునాథం, కే.జానకి రఘు, కొత్త చిన్న మాట్లాడుతూ మార్కాపురం జిల్లాలోని కంభం చెరువు తర్వాత రెండవ అతి పెద్ద చెరువు చిన్న కండ్లేరు అని తెలిపారు. ఇంత ముఖ్యమైన నీటి వనరును నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. గతంలో కూడా ఇలాగే లీకేజీ ఏర్పడినప్పుడు తూతూ మంత్రంగా మరమ్మత్తులు చేసి సమస్యను మూలంగా పరిష్కరించలేదని వారు విమర్శించారు. ఈసారి మాత్రం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను డిమాండ్ చేశారు. చెరువు కట్ట ఇరువైపులా ముల్లకంప చెట్లు, అడవి మొక్కలు విస్తరించి ఉన్నప్పటికి వాటిని తొలగించేందుకు కూడా అధికారులు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చెరువు ఆయకట్టు కింద వరి, మిరప, మొక్కజొన్న తదితర పంటలు సాగులో ఉన్నాయని, నీరు ఇలాగే వృధా అయితే పంటలతో పాటు తాగునీటి సమస్య కూడా తలెత్తే ప్రమాదం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఇదే సమస్య ఎదురవుతున్నప్పటికి చెరువు పునరుద్దరణపై ఇచ్చే హామీలు ఆచరణలోకి రావడం లేదని విమర్శించారు. చిన్న కండ్లేరు చెరువులో నీరు సమృద్ధిగా ఉంటే ఉమ్మడివరం, గారపెంట, చెన్నపాలెం, అక్కపాలెం, శతకోడు, తెల్లగట్ల తదితర గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని రైతులు అన్నారు. కాబట్టి చెరువు కట్టకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టి నీటి వృధాను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్దఎత్తునధర్నా చేపట్టాల్సి వస్తుందని రైతు సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు సాధన సమితి సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆక్రమణలను తొలగించండి

**కందుకూరు ఏప్రిల్ 7 ప్రభాతవార్త**
రామచంద్రాపురంలో ఆక్రమణలను తొలగించాలని పలువురు గ్రామస్తులు మంగళవారం వలేటివారిపాలెం డిప్యూటీ తహసిల్దార్‌కి విజ్ఞప్తిచేశారు. గ్రామ సర్వేనంబరు 239లో 5ఎకరాలు 31సెంట్లు 262/1లో 9ఎకరాలు కొందరు భూమిని ఆక్రమించుకున్నారని తెలిపారు. ఈ నేపద్యంలో ఇందులో సర్వేనంబరు 239లో భూమిని ఆంజనేయులు స్వామికి 262/1లోని భూమి రాములు వారికి కేటాయించాలని సుమారు 60మంది డిప్యూటీ తహసిల్దార్‌కి వివరించారు. వీఆర్వో అంజలి, ఆర్ఐఆఫ్రిన్ సర్వేయర్ పోలినేనిపాలెం సర్వేయర్‌లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో విచారించారు. అనంతరం సంబందిత సమాచారం అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా సిరిగిరి కొండారెడ్డి మాట్లాడుతూ ఈ ఆమ్రణలను వెంటనే తొలగించాలని సంబందిత భూములను దేవాలయాలకు కేటాయించాలని ఆయన అధికారులుకు విజ్ఞప్తిచేస్తున్నారు.

మార్కాపురం వార్త



# శేషవాహనంపై శోభ,వ్యాళిపై వైభవం

## - చెన్నకేశవుని బ్రహ్మోత్సవాలకు భక్తుల వెల్లువ

## - పొన్నవాహనంతో పరవశం









**మార్కాపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 3న శ్రీ చిన్నకేశవుని కళ్యాణంతో ప్రారంభమై మార్కాపురంలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు నిర్వహిస్తున్న వాహన సేవలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా శేషవాహనంపై స్వామివారి అలంకారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనేక దీపాల కాంతుల్లో శేషతలపై విరాజిల్లుతున్న చెన్నకేశవుని దర్శించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ వాహన సేవలో స్వామివారి దివ్యమూర్తి భక్తుల హృదయాలను హత్తుకుంది. అదేవిధంగా వ్యాళి వాహనంపై స్వామివారి వైభవం మరింత గొప్పగా అలరించింది. శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ సేవలో వేదఘోషలు, మంగళవాయిద్యాలు ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించాయి. గోవింద నామస్మరణలతో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇక పొన్నవాహనంపై స్వామివారి దర్శనం భక్తులను పరవశింపజేసింది. పుష్పాలతో, రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన వాహనంలో స్వామివారు దర్శనమిస్తూ భక్తులకు కరుణాకటాక్షాలు ప్రసాదించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై హారతులు సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం పరిసరాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడం విశేషం. రాత్రివేళ ఆలయ గోపురాలు వెలుగులతోమెరిసిపోతూ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమాలను ప్రధాన అర్చకులు శ్రీ అప్పనాచార్యులు, ఈవో గొలమరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాలు ముగిసే వరకుఇదే ఉత్సాహంతో వివిధ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.



# మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీల్లో దోర్నాల యువకుడు నారాయణస్వామి సత్తా

## - నాలుగు బంగారు పతకాలు కైవసం - యువతకు స్ఫూర్తిగా నిలిచిన విజయం

**పెద్దదోర్నాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

మాస్టర్ స్విమ్మింగ్ పోటీల్లో దోర్నాలకు చెందిన యువకుడు వై.నారాయణస్వామి అసాధారణ ప్రతిభతో సత్తా చాటి నాలుగు బంగారు పతకాలు సాధించి స్థానికంగా గర్వకారణంగా నిలిచారు. తన పట్టుదల,కఠోర సాధనతో ఈ విజయాన్ని అందుకున్న నారాయణస్వామి ప్రత్యేక గుర్తింపు పొందాడు. జగ్గయ్యపేటలో సోమవారం నిర్వహించిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రస్థాయి మాస్టర్స్ పోటీలలో మండల కేంద్రమైన పెద్దదోర్నాల సుందరయ్య కాలనీకి చెందిన వై.నారాయణస్వామి ఫ్రీస్టైల్ 50మీ, బ్రెస్ట్ స్ట్రోక్ 25మీ, బటర్ఫ్లై 25 మీ, ఫ్రీ స్టైల్ 25 మీ విభాగాలలోనాలుగు పతకాలు గెలుచుకున్నారు. ప్రతి ఈ వెంట్‌లో అగ్రస్థానాన్ని సాధించి ప్రతిభను చాటుకున్నాడు.స్విమ్మింగ్‌లో అతని నైపుణ్యం, వేగం, ధైర్యం,ప్రేక్షకులను ఆకట్టుకుంది. తన ప్రతిభను కనపరుస్తూ ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చాడు. నారాయణస్వామి విజయం కేవలం వ్యక్తిగత గెలుపు మాత్రమే కాకుండా గ్రామ యువతకు గొప్ప స్ఫూర్తిగా నిలిచింది. క్రీడలపై ఆసక్తి పెంచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయాలు సాధ్యమేనని నారాయణస్వామి నిరూపించాడు. సాధన, నమ్మకం ఉంటే ఏ లక్ష్యాన్ని అయినా చేరుకోవచ్చు అనే సందేశాన్ని తన విజయంతో నారాయణస్వామి యువతకు అందించాడు.









# చినుకు పడితే చిత్తడే వాగును తలదన్నే తీరుగా ఆ వీధి అంతా నీటిమయమే





**యర్రగొండపాలెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణంలోని కోనేరు వద్ద గల ఆంజనేయస్వామి గుడి పరిధిలోని రహదారులు బాగు ఉన్న వర్షం వస్తే చాలు వాగును తలపిస్తుంది. దాంతో సిమెంటు రహదారిపైన నీళ్ళు ఆగి అధ్వాన్నంగా తయారయ్యాయి. చినుకు పడితే వర్షం నీటితో వాగుగా మారి బురదమయంగా తయారవ్వడంతో అక్కడి ప్రజలు బయటకు రాలేక, ఇళ్ళల్లోకి పోలేక ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం కురిసిన గాలి వానకు ఆ వీధి రహదారి నీటితో నిండుకుంది. దాంతో రోడ్లు చిత్తడి, చిత్తడిగామారింది. ఇక్కడి ఈ రహదారిపై నిలిచే నీటిని బయటకు పంపించే మార్గం లేకపోవడంతో రోజులు తరబడి నీరు అలాగే నిల్వ ఉండిమురుగు నీరుగా మారుతూ దుర్గంధం వెదజల్లుతుండడంతో అక్కడి ప్రజలు ఏళ్ళతరబడి అల్లాడిపోతున్నారు. వర్షం వస్తే చాలు వాగుగా మారి అధ్వాన్నంగా ఉండడంతో దాంతో వాహనదారులు, పాదచారులు ఆ రహదారి గుండా నడవాలంటేనే నరకయాతన పడుతున్నారు. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్లపై నిలిచే నీటిని బయటకు పంపే మార్గం మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధి హామీ సాంకేతిక సహాయకుల సంక్షేమ సంఘం

**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. విజయసునీతను మంగళవారం మార్కాపురం జిల్లా సాంకేతిక సంక్షేమ సంఘం అధ్యక్షులు గోన రత్నబాబు,ప్రధాన కార్యదర్శి కందుల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్, అదనపు కార్యదర్శి లక్ష్మిరెడ్డి, ట్రెజరరీ జోయల్‌రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజ్ కుమార్, కష్టం రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి గెజిట్ విడుదలతో కొత్త అధ్యాయం ప్రారంభం

## - దేశానికి దిక్సూచిగా మారనున్న ఏపి రాజధాని

## - బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

అమరావతికి గెజిట్ విడుదలతో కొత్త అధ్యాయం ప్రారంభమైందని, దేశానికి ఏపి రాజధాని దిక్సూచిగా మారనుందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయానికి మరింత బలం చేకూరిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) చట్టం2026కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలుపగా, కేంద్ర గెజిట్ విడుదల చేయడంతో ఈ చట్టం అధికారికంగా అమలులోకి వచ్చింది. అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా నిలబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అమరావతి రాజధాని అంశంపై గతంలో నెలకొన్న అనేక అపోహలు, అనిశ్చితులు ఈ చట్టంతో పూర్తిగా తొలగిపోయాయని డాక్టర్ రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. ఇకపై రాజధాని అభివృద్ధి వేగంగా జరుగుతూ, రాష్ట్రానికి పరిపాలనా స్థిరత్వం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నిర్ణయం రాష్ట్ర ప్రజల్లో నూతన విశ్వాసాన్ని నింపడమే కాకుండా, అభివృద్ధి దిశగా అమరావతిని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని అశాభావం వ్యక్తం చేశారు.అలాగే దేశానికి ఏపి రాజధాని అమరావతి దిక్సూచిగా మారనుందని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు.

# సీపీఎం ఆధ్వర్యంలో క్యూబాకు చేయూతగా రూ.6 వేలు వసూళ్లు

**సంతనూతలపాడు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

సంతనూతలపాడులో మంగళవారం సాయంత్రం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో క్యూబాకు సహాయంగా రూ.6వేలు రూపాయలను వసూళ్లు చేశారు. తదుపరి ఈ నిధులను మండల జిల్లా కమిటీ వారికి పంపించారు. అమెరికా సామ్రాజ్య వాదం తన ప్రపంచ ఆధిపత్యం కోసం ఆయిల్ నిక్షేపాలను తన ఆధీనంలో ఉంచుకోవడాకిని ఇరాన్ దేశంపై ఒక వైపు యుద్ధం చేస్తూ సంక్షోభాన్ని సృష్టించినట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు, సీపీఎం మండల కార్యదర్శి కిలారి పెద్దబ్బాయిలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీని కారణంగా దేశంలో గ్యాస్ ఆయిల్ ఇతర సరుకుల ధరలు పెరుగుతున్నట్లు వారు వెల్లడించారు. మరో వైపు క్యూబాని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తూ ఆ దేశానికి వస్తున్న సరుకులను రాకుండా అడ్డుకుంటూ నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. సీపీఎం దేశ వ్యాప్తంగా ఈరోజు నిధి వసూళ్ల చేసి పంపాలని పిలుపునిచ్చిటన్లు సుబ్బారావు, పెద్దబ్బాయి వెల్లడించారు. ఇందులో భాగంగా రూ.6వేలు వసూళ్ల చేసి జిల్లా కమిటీకి పంపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, కరిచేటి హనుమంతరావు, బంకా పద్మ, తేళ్ల ప్రభుదాసు, వి.సంపత్, జీవీ సుబ్బారావు, యు.రాజు తదితరులు పాల్గొన్నారు.



# హుడ్కో రుణంతో మార్కాపురం అభివృద్ధి దిశగా ముందడుగు

## - ఇందిరమ్మ కాలనీకి ఎప్పుడు మౌలిక వసతుల వెలుగు

## - విశాఖ వర్క్‌షాప్‌లో ఎంఓయూ 18 ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఇందిరమ్మ కాలనీ వాసులు





**మార్కాపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణ అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. పట్టణ మౌలిక వసతుల విస్తరణకు హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హుడ్కో ) ద్వారా రుణ సదుపాయం పొందేందుకు మార్కాపురం పురపాలక సంఘం కీలక చర్యలు చేపట్టింది. విశాఖపట్నంలో మార్చి 15, 16 తేదీల్లో నిర్వహించిన ప్రాంతీయ వర్క్‌షాప్‌లో భాగంగా పురపాలక కమిషనర్ డి.వి.ఎస్ నారాయణరావు హుడ్కో సంస్థతో అవగాహన ఒప్పంధం (ఎంఓయూ) కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమం హుడ్కో సంస్థ ఆధ్వర్యంలో పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో నిర్వహించబడింది. వర్క్‌షాప్‌లో పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర పురపాలక శాఖ ఉన్నతాధికారులు, సీడీఎంఏ ప్రతినిధులు, కేంద్ర పురపాలక మంత్రిత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి నారాయణ సమక్షంలో ఎంఓయూ జరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సందేశాన్ని తెలియజేస్తూ, జిల్లా కేంద్రంగా మారిన తర్వాత మార్కాపురం పట్టణానికి ప్రజల రాకపోకలు, అవసరాలు పెరిగాయని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, ఇతర మౌలిక వసతులను విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హుడ్కో రుణ సదుపాయం ద్వారా ఈ అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఆ ప్రణాళికలలో మా కాలనీని చేర్చండి అంటున్న కాలనీ వాసులు :





అయితే పట్టణ అభివృద్ధి ప్రణాళికలు ముందుకు సాగుతున్న వేళ, మార్కాపురం సమీపంలోని చెన్నరాయనిపల్లి పరిధిలో ఉన్న ఇందిరమ్మ కాలనీ సమస్యలు మాత్రం ఇంకా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి. 2007లో సుమారు 3000 మంది నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఫేజ్-1, ఫేజ్-2 కింద ఇళ్లకోసం లే-అవుట్ కేటాయించి నప్పటికీ, మౌలిక సదుపాయాల లేమితో కాలనీ అభివృద్ధి నిలిచిపోయింది. విద్యుత్, తాగునీరు, రహదారులు వంటి కనీస సదుపాయాలు లేకపోవడంతో ఇళ్ల నిర్మాణం పూర్తికాకపోయింది. ఫలితంగా 18 ఏళ్లుగా కాలనీ అసంపూర్ణ ఇళ్లతో వెలవెలబోతూ ఉంది. ఇటీవల విద్యుత్ సదుపాయం కొంతమేర అందుబాటులోకి రావడంతో సుమారు 60 కుటుంబాలు నివాసం ఉంటున్నప్పటికీ, మిగతా లబ్ధిదారులు ఇంకా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోతున్నారు. కాలనీ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు అధికారులు పరిశీలించినప్పటికీ, స్పష్టమైన పురోగతి కనిపించలేదు. ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కూడా కాలనీని సందర్శించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. హౌసింగ్ శాఖ, మున్సిపల్ అధికారులు నివేదికలు పంపించినప్పటికీ, మౌలిక వసతుల ఏర్పాటు ఇంకా అమలు దశకు చేరలేదు. ఇటీవల నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీతకు వినతి పత్రం సమర్పించారు. తమ కాలనీకి రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి సదుపాయాలు త్వరితగతిన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

### ఎమ్మెల్యేనే మా ఆశ్రయం :

మా కాలనీని అభివృద్ధి చేసి ఆదర్శ కాలనీగా మార్చండి అంటూ కాలనీ వాసులు కోరుతున్నారు. మొత్తానికి, హుడ్కో రుణంతో మార్కాపురం పట్టణం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో, అదే అభివృద్ధి ఫలాలు ఇందిరమ్మ కాలనీకి కూడా చేరుతాయా లేదా అన్నది ప్రస్తుతం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని ఈ నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇమ్మడి కాశీనాధ్‌ను ఆహ్వానిస్తున్న వృషభరాజాముల

## బల ప్రదర్శన నిర్వహణ కమిటి



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభరాజాముల బల ప్రదర్శన కార్యక్రమానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌ను ముఖ్య అతిథిగా హాజరుకావాలని మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ దేవస్థాన కమిటీ సభ్యులు విజయరావు నరసింహారావు, జనసేన నాయకులు బెల్లంకొండ గోపి, కంబం వెంకటరమణ, పిన్నెబోయిన శ్రీనివాసులు, దొడ్డ రవికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురంలో భూగర్భ జలాల పెంపుకు 100 రోజుల కార్యాచరణ

## - జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆదేశం




**మార్కాపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

జిల్లాలో భూగర్భ జలాల మట్టాన్ని పెంచే లక్ష్యంతో రాబోయే 100 రోజుల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఎంపీడీవోలు, ఏపీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. జలధార - నీటి భద్రత్త కార్యక్రమాన్ని వీబీజీ రామ్ జీ పథకం కింద విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. ముందుగా 10 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి, అనంతరం 80 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ప్రణాళికలో భాగంగా చెరువుల పూడిక తొలగింపు, వర్షపు నీటి నిల్వ చర్యలు, భూగర్భ జలాల పునరుద్ధరణ కార్యక్రమాలను సమగ్రంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో భూగర్భ జలాల మట్టాన్ని కనీసం 1.5 మీటర్లు పెంచే లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు. వేసవి కాలానికి ముందుగా నీటి మట్టం 6 మీటర్ల లోపు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కందుకూరు మున్సిపల్ కార్యాలయం పనితీరుపై సమీక్ష

## - పారిశుధ్యంపై ఎమ్మెల్యే ఇంటూరి అసంతృప్తి

## - పర్యవేక్షణ సరిగాలేదని అధికారులపై ఆగ్రహం

**కందుకూరు ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



కందుకూరు మున్సిపల్ కార్యాలయ పనితీరును మంగళవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పారిశుద్యంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక కమీషనర్ అనూషా అధ్యక్షతన జరిగిన సమీవేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శానిటేషన్ విభాగం పనితీరును ఆక్షేపించారు. తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య సిబ్బందిపై పర్యవేక్షణ సరిగా లేదని మండిపడ్డారు. మున్సిపాలిటీలో పారిశుద్ధం సరిగాలేదంటూ ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. రోజుల తరబడి కాలువల్లో చెత్తను నిల్వఉండడం,సిబ్బంది తూతూమంత్రంగా పనిచేస్తుండడం వల్ల దుర్వాసన వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది మొత్తం బాధ్యతతో పనిచేసినప్పుడే శుభ్రమైన వాతావరణం ఏర్పడి ప్రజల హర్షిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా చెత్త పేరుకుపోయే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. దుకాణదారులు, తోపుడుబండ్ల వ్యాపారులు రాత్రిపూట చెత్తను రోడ్లు, సైడ్ కాలవల్లో ఇష్టానుసారంగా వేస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. పర్యవేక్షణ ఎక్కడ అంటూ కమిషనర్‌ను ప్రశ్నించారు. వారందరికీ అవగాహన కల్పించాలని, అప్పటికి మార్పు రాకపోతే జరిమానాలు విధించాలని ఎమ్మెల్యేసూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తొలగించాలన్నారు. మరో వారం రోజుల్లో మున్సిపాలిటీలో పరిస్థితి చక్కబడాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అధికారులతో అన్నారు. వారం తర్వాత ప్రతిరోజూ ఉదయాన్నే తాను కూడా స్వయంగా వార్డుల్లో పర్యటనకు వస్తానని చెప్పారు.

# శ్రీరాముడి జీవితం ఆదర్శప్రాయం

## - శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా బైరాగిమాన్యంలో భజన కార్యక్రమం

**సింగరాయకొండ,ఏప్రిల్ 7,ప్రభాతవార్త**



శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సింగరాయకొండ మండల కేంద్రంలోని బైరాగిమానంలో స్థానిక భక్త బృందం ఆధ్వర్యంలో మంగళవారం భజన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సీతారామచంద్రల చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు నిర్వహించారు. దేవి భజన బృందం ఆలపించిన భక్తి గీతాలు భక్తులను అలరించాయి. యుగాలు గడిచిన, తరాలు మారిన శ్రీరామచంద్రుని జీవితం ఆదర్శప్రాయమని వక్తలు పేర్కొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందించారు. సమరసత సేవా ఫౌండేషన్ బాల వికాస్ ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ ఆరిబోయిన రాంబాబు, సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ చిమట సుధాకర్, సహా కన్వీనర్ ఇరుకుదిన్నెల కృష్ణస్వామి, పాత సింగరాయకొండ గ్రామ కన్వీనర్ బక్కమంతల రమణయ్య, జాలమ్మ తల్లి దేవస్థానం ధర్మకర్త దాసరి యానాదిరావు, కొక్కిలగడ్డ బ్రహ్మయ్య, కన్నా రామదాసు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దరిమడుగులో ఉచిత చలివేంద్రం ప్రారంభం

## - ప్రారంభించిన సొసైటీ బ్యాంక్ చైర్మన్ జవ్వాజి రామాంజులు రెడ్డి

**మార్కాపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**



వేసవికాలం తీవ్ర ఎండలు దంచికొడుతున్న వేళ ప్రజల దాహం తీర్చేందుకు మార్కాపురం మండలం దరిమడుగు గ్రామంలో మంగళవారం ఉచిత చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కాపురం సొసైటీ బ్యాంక్ చైర్మన్ జవ్వాజి రామాంజులు రెడ్డి మాట్లాడుతూ ఎండలో ప్రయాణించే ప్రజలు, కాలినడకన వెళ్లేవారికి తాగునీటి అవసరం ఎంత ముఖ్యమో గుర్తించి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు ఇది పెద్ద ఉపశమనం కలిగించనున్నదని, వేసవికాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత అవసరమని ఆయన అన్నారు. ప్రజల సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ్మ, సచివాలయ సిబ్బంది, హార్టికల్చర్ అసిస్టెంట్ అనిత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మంజీరా, మహిళా పోలీస్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి కూతురు ఒకే వేదికపై మెరిసిన విజయం

## - కార్తికకు రజతం రాష్ట్ర స్థాయి పోటీల్లో మార్కాపురం యువతికి రజత పతకం

**మార్కాపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**




విజయనగరం జిల్లా రాజాంలో ఏప్రిల్ 3 నుండి 5 వరకు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మార్కాపురానికి చెందిన బండారు కార్తిక ప్రతిభ చాటింది. 52 కిలోల బరువు విభాగంలో పాల్గొన్న ఆమె అద్భుత ప్రదర్శనతో రజత పతకం సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. రాష్ట్రం నలుమూలల నుంచి పాల్గొన్న క్రీడాకారిణుల మధ్య జరిగిన కఠిన పోటీలో కార్తిక తన శక్తి, నైపుణ్యాన్ని చాటుతూ మెరుగైన స్థానం సాధించింది. ఈ విజయంతో మార్కాపురం పట్టణానికి క్రీడా రంగంలో మంచి గుర్తింపు తీసుకువచ్చింది. మార్కాపురం పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన భౌతిక శాస్త్ర అధ్యాపకుడు బండారు వెంకట లక్ష్మి ్మ కుమార్ కుమార్తె అయిన కార్తిక ఈ విజయంతో కుటుంబానికి గర్వకారణంగా నిలిచింది. ముఖ్యంగా ఈ పోటీల్లో తండ్రి, కూతురు ఇద్దరూ ఒకే ఈవెంట్‌లో, ఒకే వేదికపై పతకాలు సాధించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా కోచ్ భక్త ధ్రువుడు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారిణి రాజ రాజేశ్వరి విజేతలను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. అలాగే కోచ్‌లు, కుటుంబ సభ్యులు, స్నేహితులు కార్తికకు శుభాకాంక్షలు తెలిపారు.

# రైల్వే స్టేషన్ అభివృద్ధి నత్తనడకపై ఆగ్రహం

## - రైలు సేవల విస్తరణకు ప్రయాణికుల సంఘం వినతి

**మార్కాపురం, ఏప్రిల్ 7,ప్రభాతవార్త**



మార్కాపూర్ రోడ్ రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైలు సేవల విస్తరణతో పాటు ప్రయాణీకుల సౌకర్యాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని మార్కాపూర్ ప్యాసింజర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు దక్షి ణమధ్య రైల్వే గుంటూరు డివిజనల్ మేనేజర్‌కు సంఘం అధ్యక్షుడు ఒరుగంటి మల్లిక్ వినతిపత్రం సమర్పించారు. మార్కాపురం ప్రస్తుతం జిల్లా కేంద్రంగా మారిన నేపథ్యంలో మార్కాపూర్ రోడ్ రైల్వే స్టేషన్‌కు ప్రాధాన్యత మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. శ్రీశైలం జ్యోతిర్లింగ క్షేత్రానికి సమీప రైల్వే స్టేషన్ కావడంతో యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అయినప్పటికీ అవసరమైన సౌకర్యాలు అందుబాటులో లేవని తెలిపారు. అమృత భారత్ పథకంలో ఈ స్టేషన్‌ను చేర్చినప్పటికీ మూడు సంవత్సరాలు గడిచినా అభివృద్ధి పనులు పూర్తి కాలేదని విమర్శించారు. రాత్రివేళల్లో ఎక్కువ రైళ్లు నడుస్తుండగా, దోర్నాలశ్రీశైలం ఘాట్ రోడ్డులో రాత్రి ప్రయాణంపై పరిమితులు ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. స్టేషన్‌లో వసతి గదులు, వేచి ఉండే గదులు ఏర్పాటు చేయడం, పశ్చిమ వైపున రెండవ ప్రవేశం నిర్మించడం అత్యవసరమని సూచించారు. అదనంగా చర్లపల్లి-మార్కాపురం మధ్య ప్రతిరోజూ రైలు నడపాలని, హైదరాబాద్‌కు రాత్రి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రవేశపెట్టాలని కోరారు. కాచిగూడ-నడికుడి ప్యాసింజర్ రైలును మార్కాపూర్ రోడ్ వరకు పొడిగించాలని, కొండవీడు ఎక్స్‌ప్రెస్ ఫ్రీక్వెన్సీని రోజువారీగా పెంచాలని అభ్యర్థించారు. గుంటూరు-ఔరంగాబాద్, గుంటూరు-తిరుపతి రైళ్లను పొడిగించడంపై కూడా ప్రతిపాదనలు సమర్పించారు. మధ్యాహ్న సమయంలో మార్కాపురం నుంచి గుంటూరు వెళ్లేందుకు సరైన రైలు సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రాంతీయ అనుసంధానం, యాత్రికుల సౌలభ్యం దృష్ట్యా ఈ ప్రతిపాదనలను అనుకూలంగా పరిశీలించాలని రైల్వే అధికారులను కోరారు.

# చిన్న వయసులోనే పెద్ద విజయం

**- గోల్డ్ మెడల్ సాధించిన భార్గవ్‌కు సైకిల్ బహుమతి**



**కనిగిరి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని ఐడియల్ కంప్యూటర్స్ లో విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపే విధంగా ప్రత్యేక కార్యక్రమంఆనందకర వాతావరణంలో నిర్వహించారు .నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థి భార్గవ్ కంప్యూటర్ కోర్స్ డీసీఏలో ప్రతిభ కనపరిచి గోల్డ్ మెడల్ సాధించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా సంస్థ డైరక్టర్ ప్రవీణ్‌కుమార్, భార్గవ్‌ను అభినందిస్తూ ప్రోత్సాహకంగా సైకిల్‌ను బహుమతిగా అందజేశారు. చిన్నవయసులోనే ఇలాంటిప్రతిభ కనపరచడం అభినందనీయమని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల ఉంటే విద్యార్థులు ఏ లక్ష్యాన్నైనాసాధించగలరని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నఅధ్యాపకులు, విద్యార్థులు భార్గవ్‌ను అభినందిస్తూ అతని విజయాన్ని ప్రశంసించారు. భార్గవ్ తల్లిదండ్రులు తమ కుమారుడు సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఇతర విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపి, చదువులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రేరణగా నిలిచింది.

# ఉపాధి పనులు పరిశీలన



**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

మండలంలోని చదలవాడ, పోతవరం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో క్షేత్ర సందర్శన చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు కూలి గిట్టుబాటు అయ్యేలా పని చేయాలని, అధికసంఖ్యలో ఉపాధి కూలీలు పనులలో పాల్గొనాలని, ఉదయం 5.30 గంటల నుండి 6.30 మధ్యలో ఉపాధి కూలీల హాజరు ఆన్‌లైన్ ద్వారా పంపించడానికి అనువుగా ఉంటుందని అందుకు గాను అధిక సంఖ్యలో మేట్లను నియమించాలని సూచించారు.

## విద్యుత్ చౌర్యంపై ప్రత్యేక డ్రైవ్ - 174 కేసులు నమోదు



**వేటపాలెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

చీరాల డివిజన్ వేటపాలెం టౌన్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ చౌర్యంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది 34 బృందాలుగా ఏర్పడిసుమారు 2445 సర్వీసులను తనిఖీ చేయగా అధిక లోడు వినియోగం, విద్యుత్ చౌర్యం తాలూకా మొత్తం 173 కేసులను నమోదు చేశారు. ఈతనిఖీలలో మొత్తం 15,38,000 రూపాయలను జరిమాన విధించినట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ చౌర్యం చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ప్రజలు విద్యుత్‌ను చట్టబద్ధంగా వినియోగించాలని సూచించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఈఈ భాస్కరరావు, డీఈఈ విజయ్ శ్రీనివాస్, వేటపాలెం డీఈఈ శ్రీనివాస్, చీరాల డీఈఈ హరిప్రసాద్‌రావు, పర్చూరు డీఈఈ శ్రీనివాస్, ఏఈఈ, చీరాల డివిజన్ అధికారులు, వేటపాలెం టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలి



**వేటపాలెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేటపాలెం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందుర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ విజ్ఞానానికి అండగా నిలుద్దాం - ఆరోగ్యం కోసం కలిసి పనిచేద్దాం అనే నినాదంతో ప్రతి ఒక్కరు కలిసి పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, మాతా శిశు సంరక్షణ సేవలు అందించాలని తెలిపారు. సీహెచ్ఓ దయామణి మాట్లాడుతూ ప్రజలకు ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా తగుసూచనలు,సలహాలు అందించాలని, 14 సంవత్సరాల ఆడ పిల్లలకు హెచ్‌పీవీవ్యాక్సిన్ ఇవ్వాలని, తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ అధికారిచింతాశేషుబాబు మాట్లాడుతూ మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా రాకుండా పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ మార్తమ్మ, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో ముగిసిన ఆరు రోజులు వర్క్‌షాపు



**వేటపాలెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, లో సర్వీస్ నౌటూల్‌పై గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న వర్క్ షాపు మంగళవారంతో ముగిసినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు తెలిపారు. కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారి ఆధ్వర్యంలో గత 6 రోజులుగా బీటెక్ రెండవ, మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సర్వీస్ నౌటూల్‌పై 6 రోజుల వర్క్ షాపును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాపును కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం , కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నెక్స్ట్ జెన్, సికింద్రాబాద్ వారి సహకారంతో సర్వీస్ నౌ టూల్‌పై 6 రోజుల పాటు గ్లోబల్ సర్టిఫికేట్ కోర్సును జే.వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ పి.హరిణి తెలిపారు. ఈవర్క్ షాపులో సర్వీస్ నౌటూల్ పై విద్యార్థులకు అవగాహన కల్పించి వాటిపై ప్రయోగాలను నిర్వహించారని తెలిపారు. ఈవర్క్ షాపు ముగింపు సభలో ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక కంప్యూటర్ ప్రపంచంలో సర్వీస్ నౌటూల్ ఎంతో ప్రాముఖ్యత వహిస్తుందని, విద్యార్థులు దీనిపై దృష్టి పెట్టినట్లయితే ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. ఈ వర్క్ షాపునకు టి.శేషసాయి కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు.ఈ వర్క్ షాపు ముగింపు సభలో డాక్టర్ సి.సుబ్బారావు డైరక్టర్(అక్రిడిటేషన్స్) వనమా దొరనాగ సాయినాథ్, డైరక్టర్(అడ్మినిస్ట్రేషన్) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్సలో పీఎంపీలు సేవలు అభినందనీయం



**చీరాల టౌన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో చీరాల, రేపల్లె డివిజన్ పరిధిలోనిపీఎంపీలకు ప్రథమ చికిత్స శిక్షణ నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చీరాల పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ వైద్య రంగంలో వచ్చిన కీలక మార్పుల నేపథ్యంలో ప్రైమరీ మెడికల్ ప్రాక్టీషనర్స్‌కు మరింత అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చీరాల సబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బూదరాజు శశి కిరణ్ మాట్లాడుతూ సేవా రంగంలో రెడ్ క్రాస్ కు ప్రత్యేక స్థానం ఉందని,పేద ప్రజానీకానికి మరింత సరైన వైద్య సేవలు సకాలంలో అందించే కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ చికిత్స అందించడంలో ప్రైమరీ మెడికల్ ప్రాక్టీషనర్స్ పాత్ర గణనీయమైందన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ నారాయణ భట్టు మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా ఎంతో విలువైన సర్టిఫికేట్‌లు పొందడం ద్వారా పీఎంపీలు వారి సేవలను మరింత విస్తృతం చేయాలన్నారు.ఈ సందర్భంగా శిక్షణ పొందిన 105 మంది పీఎంపీలకు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఐ.బాబురావు, రెడ్ క్రాస్ చైర్మన్ బూదరాజు శశి కిరణ్ సర్టిఫికేట్‌లను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర ఫస్ట్ ఎయిడ్ ట్రైనర్ జానీ రసూల్, వైఆర్‌సీ జిల్లా కోఆర్డినేటర్ శ్రీమన్నారాయణ, పీఎంపీ అసోసియేషన్ చీరాల, రేపల్లె అధ్యక్షులు తెల్లప్రోలు సాంబశివరావు, ఆర్.రాఘవరావు, కార్యదర్శులు కే.సుబ్బారావు, యు.వీరాంజనేయులు, కోశాధికారి గోలి శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ కార్యదర్శి జీవీపీ ప్రసాద్, మేనేజింగ్ కమిటీ సభ్యుడు పసుపుల వందనం, సూరంపల్లి పవన్ కుమార్, నారాయణం వెంకటేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌ని పరిశీలించిన విద్యుత్ ఈఈ శ్రీనివాసరావు



**ముండ్లమూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌ని మంగళవారం పరిశీలించిన విద్యుత్ ఈఈ పి.శ్రీనివాసరావు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మండలంలోని బకాయిలను వసూళ్ల చేయాలని, సోలార్‌ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి ఏసి బహుకరణ



**అద్దంకి, ఎప్రియల్ 7, ప్రభాతవార్త**

అద్దంకి మండలం సింగరకొండలోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానం, గర్భాలయంలో వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానంలో ఏసీ కావాలని అసిస్టెంట్ కమిషనర్ మధుమంచి తిమ్మనాయుడు కోరగా అందుకు అంగీకరించి అద్దంకికి చెందిన వుటుకూరివెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం, ధర్మపత్ని నిర్మలా, వారి కుమారులు సురేష ధర్మపత్ని సుప్రజలు దేవస్థానానికి 60 వేల రూపాయలు విలువకలిగిన టూటన్ ఏసిని పాలక మండలి అధ్యక్షుడు చుండూరి మురళీ సుధాకర్ రావుకు అందజేశారు .ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి సభ్యులు నూతి ప్రసాద్, గొర్రెపాటి పద్మజ, ఆకుల కోటేశ్వరమ్మ కోటేశ్వరరావు, ఏల్చూరి వెంకట నారాయణమ్మ గోపి, అరబోలు నాగమ్మ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**అద్దంకి, ఎప్రియల్ 7, ప్రభాతవార్త**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు, ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇన్ పేషెంట్లకు ఫ్రూట్స్ ,బ్రెడ్, బిస్కెట్స్, వేరుశెనగ చిక్కీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు పువ్వాడ రామ్ కోటేశ్వరరావు ,మహాలక్ష్మిరెడ్డి , అద్దంకి లేవీ ప్రసాద్ ,అంజద్ భాషా, రోటరీ ప్రెసిడెంట్ బాచిన శివధర పూర్ణచంద్రరావు, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ధీరజ్ కోట్ల నవలా విమర్శ

**- వ్యాసాలకు ఆహ్వానం ఉత్తమ - వ్యాసాలకు బహుమతులు**

**అద్దంకి ,ఎప్రియల్ 7,ప్రభాతవార్త**

తెలుగు సాహిత్యాభిమానులకు సువర్ణావకాశం లభించింది. పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ధీరజ్ కోట్ల నవలా విమర్శా పురస్కారం కోసం విమర్శా వ్యాసాలను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మే నెల స్వాతి మాసపత్రికలో అనుబంధ నవలగా ప్రచురితమైన రచయిత యన్. రవి శేఖర్ రెడ్డి రచించిన తత్వమసి" నవలపై విమర్శా వ్యాసాలను పంపవలసిందిగా కోరారు. ఉత్తమ వ్యాసాలకు మూడు విభాగాల్లో ఒక్కొక్కరికి రూ. 1,116/ చొప్పున నగదు బహుమతి ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీ విభాగాలలో నవలలోని ఉన్నత విషయాలు, విశిష్టతలపై వివరణ నవలలో లోపాలపై విశ్లేషణ నవలలోని మెరుగైన అంశాలు, లోపాలపై సమగ్ర విమర్శాపాల్గొనదలచిన వారు తమ విమర్శా వ్యాసాలను మే 15వ తేదీలోపు 9949212127 లేదా 8179636617 నంబర్లకు వాట్సాప్ ద్వారా పంపవచ్చని తెలిపారు.తెలుగు నవలా విమర్శా సంప్రదాయాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి తెలిపారు.

# క్యూబాకి అండగా సీపీఎం నిధి సేకరణ

**- అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించండి**



**దర్శి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

అమెరికా ఆర్థిక ఆంక్షల వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్యూబాకి ఆర్థిక సహాయం చేసి అండగా నిలబడదామని సీపీఎం దర్శి మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు అన్నారు. దర్శిలో క్యూబా సంఘీభావ నిధి సేకరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ నాయకులు ఫైడెల్ క్రాస్టో, చేగువేరా కలిసి అమెరికా సామ్రాజ్య వాదాన్ని ఎదిరించి ప్రజా పోరాటంలో సోషలిస్టు వ్యవస్థ క్యూబాలో స్థాపించారని, లాటిన్ అమెరికాలో కోటి మంది జనాభాతో చిన్న దేశం క్యూబా గత 62 సంవత్సరాలుగా అమెరికాకి లొంగడం లేదని కక్షగట్టి చేగువేరాని తన సీఐఏ ఏజెంట్లతో క్రూరంగా చంపిందని , క్రాస్టోనిచంపడానికి 98సార్లు ప్రయత్నించిన విఫలం అయిందని, ఈ కార్యక్రమానికి సహకరించిన దర్శి పట్టణ పెద్దలు, మేధావులు, ఉద్యోగులు, వ్యాపారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తాండవ రంగారావు, ఉప్పు నారాయణ, గర్నిపూడి జాన్ సామ్యేల్, గోగు వెంకయ్య పాల్గొన్నారు.

## తూర్పువీరాయపాలెం స్పెషల్ ఆఫీసర్‌గా ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ బాధ్యతలు

**దర్శి ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని తూర్పు వీరాయపాలెం గ్రామ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్‌గా తహసీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. పంచాయతీల సర్పంచ్‌ల పదవి కాలం ముగిసిన సందర్భంగా స్పెషల్ ఆఫీసర్లని నియమించిన సందర్భంగా అందులో భాగంగా వీరాయపాలెం గ్రామానికి స్థానిక ఎమ్మార్వో శ్రావణ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేస్తానని గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరు తోడ్పడాలని ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతిఒక్కరు పాలుపంచుకోవాలని ఆయన అన్నారు.

# కిసాన్ చర్చా గోష్టి



**దర్శి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

దర్శిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐదు మండలాల రైతులతో, శాస్త్రవేత్తలతో, వ్యవసాయశాఖ అధికారుల, పశుసంవర్ధకశాఖ , ఉద్యాన వన శాఖలచే ఆత్మవారి సౌజన్యంతో కిసాన్ చర్చా గోష్టి వ్యవసాయ సహాయ సంచాలకులు కే.బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతిరైతు తన పొలంలో భూసార పరీక్ష చేయించుకుని దాని ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త టి.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి రాధ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీటీఎం నాగభూషణం, మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం - పరారీలో లారీ డ్రైవర్



**వేటపాలెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని కొత్త కాలువ వంతెనపై రోడ్డు ప్రమాదంలో మంగళవారం నాడు ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వేటపాలెం నుండి రామచంద్రాపురం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బాసంగారి రాజు (36) ను చిన్నగంజాం నుంచి చీరాల వైపు వెళ్తున్న ఓ లారీ ఢీకొట్టడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా బైపాస్ మార్గం ద్వారా పరారైనట్లు స్థానికులు తెలిపారు. మృతుడు రాజుకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు.మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బండ పందాల్లో సత్తా చాటిన పొట్లపాడు ఎడ్లు



**రాచర్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

మండలంలోని సోమిదేవిపల్లి గ్రామంలో శ్రీ గణపతి పోలేరమ్మ అంకాలమ్మ, వీర భద్ర నాగులమ్మ, నందీశ్వర, ప్రసన్నాంజనేయ స్వామి, కాశీవిశ్వనాథ, మారెమ్మ పోతురాజు, నాభిశిల బొడ్రాయి, లక్ష్మీ జగన్నాథ స్వామి, ధ్వజ శిఖర ప్రతిష్ఠ మూడవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఎడ్ల బండలాగుడు పోటీల్లో ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన మేడిగం హర్షవర్ధన్ రెడ్డి ఎడ్లు నిర్ణీత సమయానికి 3820 అడుగులు దూరం లాగి ప్రథమ బహుమతి రూ.30వేలను దక్కించుకున్నాయి. రెండవ బహుమతి రూ.20వేలను మార్కాపురం జిల్లా కంభం మండలం ఎర్రబాలెం గ్రామానికి చెందిన వెంకటగిరి హేమలత నాయుడు ఎడ్లు దక్కించుకోగా మూడో బహుమతి రూ.10వేలను మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలం చెట్లమెట్ల గ్రామానికి చెందిన ఏరువ అల్లూరి రెడ్డి ఎడ్ల సొంతం చేసుకున్నాయి. ఈ పోటీలు మొత్తం ఆరు జతలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలను గిద్దలూరు టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ప్రారంభించగా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. కోలాటం పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.20వేలను రెండవ బహుమతి రూ.15వేలను, మూడవ బహుమతి రూ.10వేలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమాల అనంతరం పాటకచేరి ఆర్కెస్ట్రా నిర్వహించారు.

## ఘనంగా శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి తిరుణాల మహోత్సవం



**సంతమాగులూరు, ఎప్రియల్ 7, ప్రభాతవార్త**

మండలంలోని కామేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి తిరుణాల మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకల కోసం గ్రామం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. గ్రామ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు.తిరుణాల సందర్భంగా తెల్లవారుజాము నుంచే అమ్మవారికి మంగళవాయిద్యాల నడుమ విశేష అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి పూజలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. భక్తులు భక్తి పారవశ్యంలో తమ మొక్కులు తీర్చుకుని, అమ్మవారి కృపాకటాక్షాలను పొందేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం మొత్తం భజనలు, హారతులతో ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపింది.ప్రత్యేక ఆకర్షణ గా విద్యుత్ ప్రభలు ఈ ఉత్సవంలో ప్రధాన ఆకర్షణగా గ్రామం లో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేస్తున్న రెండు భారీ విద్యుత్ ప్రభలు అమ్మవారి మహిమను ప్రతిబింబించేలా తీర్చిదిద్దారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసింది. గ్రామ పెద్దలు,యువకులు సేవాభావంతో స్వచ్ఛందసేవలు అందిస్తూ భక్తులకు సౌకర్యార్థం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# పారిశుధ్యంపై అధికారుల తక్షణ చర్యలు



**సంతమాగులూరు, ఎప్రియల్ 7, ప్రభాతవార్త**

గ్రామాలలో నెలకొన్న పారిశుధ్యంపై ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి ఆధ్వర్యంలో అధికారుల పర్యవేక్షణతో గ్రామాలలో పారిశుద్ధం పనులుపై దృష్టి సారించారు. అదిశగా ముందుగా మండలంలోని పుట్టవారిపాలెంలో పారిశుధ్య లోపంపై గ్రామంలో నెలకొన్న అపరిశుభ్ర పరిస్థితులను గుర్తించిన అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు.ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి, ఈఓపీఆర్డీ నల్లూరి శివరాం ప్రసాద్, పుట్టవారిపాలెం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు హుటాహుటిన గ్రామాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. అద్దంకి-నార్కెట్పల్లి రహదారిలో మసీదు సమీపంలో పేరుకుపోయిన చెత్తను జేసీబీ సహాయంతో ట్రాక్టర్లలో ఎక్కించి దూర ప్రాంతాలకు తరలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భవిష్యత్తులో పారిశుధ్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్ల వెంబడి చెత్త వేస్తున్న వారిపై చర్యలు తీసుకునే దిశగా ముందుగా హోటళ్లు, టీ బంకులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా, గ్రీన్ అంబాసిడర్లను నియమించి చెత్తను నిర్దిష్ట ప్రదేశాల్లోనే వేయించేలా చర్యలు తీసుకుంటున్నామని, రోడ్ల వెంట చెత్త వేయకుండా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయనున్నట్లు యం పి డి ఓ జ్యోతిర్మయి తెలిపారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా చెత్తను రోడ్లపై కానీ సమీపంలో వేసినట్లుయితే బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో జ్యోతిర్మయి, ఈఓపీఆర్డీ నల్లూరి శివరాం ప్రసాద్ హెచ్చరించారు.

## గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సమస్యపైనే ప్రత్యేక దృష్టి

**- ప్రత్యేక అధికారికి దినేష్ కుమార్‌కు ఘన సన్మానం**



**సంతమాగులూరు, ఎప్రియల్ 7,ప్రభాతవార్త**

మండలంలోని తంగేడు మల్లి గ్రామ పంచాయతీకి నూతన ప్రత్యేక అధికారిగా విద్యా శాఖ రెండవ అధికారిగా పనిచేస్తున్న దినేష్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయనకు గ్రామ ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు.పంచాయతీ కార్యదర్శి మోహన్‌చంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ధూపాటి ఏసోబు, కొత్తపల్లి హనుమంతరావు, మాలంపాటి శ్రీను, మాలంపాటి హనుమంతరావు, వీఆర్వో వాసు తదితరులు పాల్గొన్నారు. వారు దినేష్ కుమార్‌ను దుశ్శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామ ప్రముఖులు, తంగేడు మల్లి గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో మరింత చురుకైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించాలని కోరారు.నూతన ప్రత్యేక అధికారి దినేష్ కుమార్ మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి కోసం అందరి సహకారంతో పనిచేస్తానని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.గ్రామ ప్రజలతో సమన్వయం సాధిస్తూ పారదర్శకంగా పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు.

## మొదలైన భానుడి ప్రతాపం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**- చలివేంద్రాలతో ఊరట - ప్రజలకు జాగ్రత్తల సూచనలిస్తున్న అధికారులు**



**సంతమాగులూరు, ఎప్రియల్ 7, ప్రభాతవార్త**

భానుడి ప్రభావంతో మండలంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఉదయం 9 గంటలకే భానుడు భగ,భగ మంటూ మండే ఎండలు ప్రారంభమవుతుండటంతో సాధారణ జీవనం దెబ్బతింటోంది. బయటకు వెళ్లాల్సిన అవసరం ఉన్నప్పటికీ ప్రజలు జంకే పరిస్థితి నెలకొంది. ఈ పరిణామం గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే కూలీలు, వృద్ధులు, చిన్నారులపై మరింత ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మండల యంత్రాంగం ముందస్తు చర్యలకు దిగింది. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా తాగునీటి సమస్యను కొంతవరకు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా బస్టాండ్లు, ఆసుపత్రులు, రద్దీ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని మట్టి కుండలు, శుద్ధి చేసిన నీటిని అందుబాటులో ఏర్పాటు చేస్తున్నారు.అదేవిధంగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పని ప్రదేశాల్లో నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇది వేడి గాలుల ప్రభావాన్ని తగ్గించడంలో కీలకంగా మారనుందని తెలిపారు.అయితే, ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశమున్న నేపథ్యంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లడం తగ్గించాలని, తగినంత నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.ఇక స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు కూడా ముందుకు వచ్చి మరిన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత ఉపశమనం కలిగే అవకాశం ఉంది. మొత్తం మీద, ఎండల తీవ్రతను ఎదుర్కోవడంలో ప్రభుత్వం-ప్రజలు కలిసి పనిచేస్తేనే సమస్యను సమర్థంగా అధిగమించగలమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# నేడు బాపట్లలో నిరసన కార్యక్రమం

**- తరలిరావాలని చింతలపూడి పిలుపు**



**అద్దంకి, ఎప్రియల్ 7,ప్రభాతవార్త**

బాపట్ల పట్టణంలోని ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట (గడియార స్తంభం సెంటర్) ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ ఏబీఎన్ ఛానల్‌లో కొత్త పలుకు పేరుతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డిని,పార్టీని ముఖ్యంగా పార్టీ నాయకుల భార్యలను నీచమైన భాషతో దూషించిన వైనాన్ని ఖండిస్తూ జరిగే నిరసన కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొంటారు.ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గం నుండి వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు తరలిరావాలని చింతలపూడి కోరారు.

## కార్మికులకు మార్చి జీతం, పనిముట్లు తక్షణమే ఇవ్వాలి - సీఐటీయు



**చీరాల టౌన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించిన మున్సిపల్ కార్మికులకు మార్చి నెల జీతాలు ఇప్పటికి చెల్లించకపోడం వారి పట్ల నిర్లక్ష్య వైఖరిని సూచిస్తుందని సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఎం.వసంతరావు విమర్శించారు. వెంటనే జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణంగా ప్రతి నెల 1 లేదా 2వ తేదీల్లో జీతాలు చెల్లిస్తుండగా, మార్చి నెల జీతం ఏప్రిల్ 7వ తేదీ వచ్చినా ఇప్పటికి అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాల ఆలస్యం కారణంగా కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదే విధంగా మున్సిపల్ కార్మికులకు అవసరమైన పనిముట్లు, నెట్టుడు బండ్లు, చీపుర్లు, పారలు, సరిపడా అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అనంతరం మున్సిపల్ కమీషనర్ జోసఫ్ దానియల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఫెడరేషన్ బాపట్ల జిల్లా కార్యదర్శి జి.ఇమ్మానియేల్, నాయకులు చిమట వీరస్వామి, డి.సామ్యేలు, బడుగు కుమారి, భవాని, యశోద తదితరులు పాల్గొన్నారు.

